బడుల్లో పురుగుల అన్నమే దిక్కు

- రేవంత్‌రెడ్డి ఇలాకాలో..

సీఎం రేవంత్ ప్రాతినిధ్యం వహిస్తున్న నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండలంలోని నాచారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పురుగుల అన్నమే పెడుతున్నారు. ఆ అన్నం తినక శనివారం విద్యార్థినులు నిరసన తెలిపారు. తాండూర్ – మహబూబ్‌నగర్ ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఉడికీ.. ఉడకని, పురుగుల అన్నం, నాణ్యతలేని భోజనం పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

- మద్దూరు (కోస్గి)

- విద్యార్థుల నిరసన

పురుగుల అన్నం పెడుతున్నారంటూ నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మోడల్ కళాశాల వసతి గృహ విద్యార్థినులు నిరసన తెలిపారు. శుక్రవారం రాత్రి వడ్డించిన అన్నంలో పురుగులు రావడంతో కొందరు విద్యార్థినులు తినలేదు. శనివారం ఉదయం, మధ్యాహ్నం కూడా తినకుండా నిరసనకు దిగారు. అయితే ఐదుగురు విద్యార్థినులు కడుపునొప్పితో బాధపడుతుండగా కేర్ టేకర్ వారిని స్థానిక ప్రైవేటు దవాఖానకు తీసుకెళ్లారు. భోజనం చేయకపోవడంతోనే గ్యాస్ట్రిక్ సమస్యతో నొప్పి వస్తుందని వైద్యులు తెలిపారు.

- వెల్దండ

- కొత్తపల్లిలో కారం మెతుకులే..

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం కొత్తపల్లి పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఉప్పు కారం లేని పప్పు వడ్డించడంతో తినేందుకు ఇష్టపడలేదు. ఆకలిగా ఉందని చెప్పడంతో కారం, నూనె ఇవ్వగా విద్యార్థులు దాంతోనే కడుపు నింపుకొన్నారు. విషయం తెలుసుకున్న వారి తల్లిదండ్రులు శనివారం బడికి వచ్చి మధ్యాహ్న భోజనాన్ని అడ్డుకుని ఎంఈవోకు నాగనాథ్‌కు ఫిర్యాదు చేశారు.

- కోటగిరి

ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా ప్రవేశాలకు నోటిఫికేషన్

వరంగల్, ఆగస్టు 3(నమస్తేతెలంగాణ) : రాష్ట్రంలోని ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదుకు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా యూనివర్సిటీ పరిధిలోని వైద్య దంత కళాశాలల్లోని కన్వీనర్ కోటా సీట్లను భర్తీ చేయనున్నారు. నీట్ 2024లో అర్హత సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నెల 4న ఉదయం 6 నుంచి 13వ తేదీ సాయంత్రం 6 వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం సూచించింది. ప్రవేశాలకు సంబంధించి అర్హత, ఇతర సమాచారం కోసం యూనివర్సిటీ వెబ్‌సైట్ డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ.కేఎన్ఆర్‌యూహెచ్ఎస్.టీఈఎల్ఏఎన్‌జీఏఎన్ఏ.జీఓవీ.ఐఎన్‌లో సందర్శించాలని యూనివర్సిటీ వర్గాలు ఒక ప్రకటనలో పేర్కొన్నాయి.

పీజీ డెంటల్ ప్రవేశాలు

రాష్ట్రంలోని పీజీ డెంటల్ సీట్ల భర్తీకి వరంగల్ కాళోజీ నారాయణరావు విజ్ఞాన విశ్వవిద్యాలయం నోటిఫికేషన్‌ను శనివారం విడుదల చేసింది. నీట్–ఎండీఎస్ 2024 పరీక్షలో అర్హత సాధించినవారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఎండీఎస్ కోర్సులో కన్వీనర్ కోటా సీట్లను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో ఈ నెల 4న నుంచి 8వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. వివరాలకు http;//www. knruhs.telangana.gov.in సంప్రదించాలని యూనివర్సిటీ వర్గాలు పేర్కొన్నాయి.

ఎస్సీ అభివృద్ధి కమిషనర్‌గా శ్రీదేవి

- ఐదుగురు ఐఏఎస్‌ల బదిలీ

హైదరాబాద్, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ): ఐదుగురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. టీకే శ్రీదేవిని ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్‌గా నియమించింది. ఏఏఎం రిజ్వీకి వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. శ్రీనివాస్‌రెడ్డిని మార్క్‌ఫెడ్ ఎండీగా, ఎస్ హరీశ్‌ను రెవెన్యూ శాఖ సంయుక్త కార్యదర్శిగా, చంద్రశేఖర్‌రెడ్డిని హాకా ఎండీగా, ప్రియాంకను పురపాలక శాఖ డిప్యూటీ సెక్రటరీగా, వికాస్‌రాజ్‌ను రవాణాశాఖకు బదిలీ చేసింది.

డిప్యూటీ కలెక్టర్లుగా 9 మంది తహసీల్దార్లు

హైదరాబాద్, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం 9మంది తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించింది. సీహెచ్ రామ్మూర్తి, టీ వెంకటేశం, కే సుశీల, ఎం జయమ్మ, ఏ యాదగిరి, ఎన్ నిర్మల, ఎల్ సుధ, సీహెచ్ విశాలక్ష్మి, బీ గీతకు పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

రష్యా ఎగ్జిబిషన్‌లో వరంగల్ 'కలంకారి దరీస్'

హైదరాబాద్, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ): వరంగల్ 'కలంకారి దరీస్'కు అరుదైన అవకాశం దక్కింది. రష్యాలో భారత రాయబార కార్యాలయం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో చోటు సంపాదించుకుంది. 'ఒక రాష్ట్రం ఒక ఉత్పత్తి విధానాన్ని' ప్రపంచమంతా ప్రచారం చేసే కార్యక్రమంలో భాగంగా రష్యాలో భారత రాయబార కార్యాలయం, ఓరియంటల్ స్టడీస్, రష్యన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సంయుక్తంగా 10 రాష్ట్రాలకు చెందిన 21 రకాల భారత చేతివృత్తి ఉత్పత్తులతో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశాయి. అందులో తెలంగాణ నుంచి వరంగల్ జిల్లాలోని కలంకారి దరీస్‌ను ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించినట్టు రష్యాలో భారత రాయబారి వినయ్‌కుమార్ వెల్లడించారు.

సర్కారుపై ప్రజా నిరసన

- ట్రిపుల్ ఆర్ భూసర్వేను అడ్డుకున్న రైతులు

మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం రెడ్డిపల్లిలో ట్రిపుల్ ఆర్ నిర్మాణానికి భూసర్వే చేయడానికి శనివారం గ్రామానికి వచ్చిన అధికారులను భూములు కోల్పోతున్న రెడ్డిపల్లి, చిన్నచింతకుంట రైతులు అడ్డుకున్నారు. రైతులు సర్వే చేసే ప్రాంతంలో బైఠాయించారు. ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి పోలీస్, సీఆర్పీ బలగాలతో రావడంతో రెడ్డిపల్లిలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అధికారులు, రైతుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం ధర కట్టించి భూసేకరణ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. దీంతో సర్వే చేయకుండానే అధికారులు వెనుతిరిగారు.

- నర్సాపూర్

- పాట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పుపై ఆగ్రహం

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చి.. మరోపేరు పెడతామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటనపై శనివారం జనగామలో ఆర్యవైశ్య సంఘాలు నిరసన తెలిపాయి. గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి వినూత్నరీతిలో నిరసన వ్యక్తంచేశాయి. జిల్లా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకుడు హరిశ్చంద్రగుప్త మాట్లాడుతూ.. 40 ఏండ్ల క్రితం నామకరణం చేసిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చాలని సీఎం రేవంత్‌రెడ్డి యోచించడం సరికాదని అన్నారు.

- జనగామ

మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం కురుమూర్తి గ్రామ మహిళలు శనివారం మంచి నీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డెక్కారు. 20 రోజులుగా తాగునీటి ఎద్దడి నెలకొన్నదని, మిషన్ భగీరథ నీరు సక్రమంగా రావడం లేదని వారు మండిపడ్డారు. పంప్‌హౌస్ వద్దకు చేరుకొని తాళం వేసి అక్కడి నుంచి దేవరకద్ర నుంచి ఆత్మకూరు వెళ్లే రహదారిపై బైఠాయించారు.

- దేవరకద్రరూరల్ (చిన్న చింతకుంట)

- ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు

గ్యారెంటీలు అమలు చేయాలని ధర్నా

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ధర్నాలు నిర్వహించారు. బోధన్, ఆర్మూర్‌లోని ఆర్డీవో ఆఫీసుల ఎదుట అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేపట్టారు. బోధన్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ఏఐపీకేఎస్ నాయకులు బైఠాయించారు.

- శక్కర్‌నగర్

- వీధి దీపాల కోసం దీక్ష

వీధి దీపాలు బిగించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలం రాయకూర్ గ్రామస్థులు శనివారం పంచాయతీ కార్యాలయం ఎదుట దీక్షకు దిగారు. లైట్లు లేక రాత్రి వేళ తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని, వీధి దీపాలపై అడిగితే బడ్జెట్ లేదని సమాధానమిస్తున్నారని వారు మండిపడ్డారు.

- రుద్రూర్

హారిస్‌తో చర్చకు ట్రంప్ సిద్ధం

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్ష పదవి రేస్ నుంచి జోబైడెన్ తప్పుకోవడంతో అనూహ్యంగా ఆ స్థానంలోకి వచ్చిన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌తో ముఖాముఖి చర్చకు రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించారు. సెప్టెంబర్ 4న పెన్సిల్వేనియాలో చర్చ జరగనుంది. 'ఫాక్స్ న్యూస్' నిర్వహించే ఈ చర్చకు వేదిక ఖరారు కావాల్సి ఉంది. ఫాక్స్ న్యూస్ యాంకర్లు బ్రెట్ బెయిర్, మార్తా మెక్‌కలమ్ చర్చను నిర్వహిస్తారు. కమలా హారిస్‌తో చర్చకు అంగీకరిస్తున్నట్టు ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్' ద్వారా వెల్లడించారు. అదే రోజు అధ్యక్షుడు జో బైడెన్‌తో 'ఏబీఈ న్యూస్'లో చర్చ జరగాల్సి ఉండగా, ఆయన రేస్ నుంచి తప్పుకున్నారు. ఇప్పుడు అదే రోజున కమలా హారిస్‌తో చర్చకు ట్రంప్ అంగీకరించారు.

ఉద్యోగం రాదన్న బెంగతో యువకుడి ఆత్మహత్య

పెంబి, ఆగస్టు 3: పోస్ట్‌మన్ ఉద్యోగం రాదేమోనన్న బెంగతో ఓ యువకుడు పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన శనివారం నిర్మల్ జిల్లాలో చోటుచేసుకుంది. నిర్మల్ జిల్లా పెంబి మండలం బుర్కరేగడికి చెందిన నైతం జంగుకు ఇద్దరు కొడుకులు, కూతురు. పెద్ద కుమారుడు దత్తురాం 2021–22లో 8.5 గ్రేడ్‌తో పదో తరగతి పాసయ్యాడు. 2022–2024లో ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివాడు. నెల రోజుల క్రితం పోస్టల్ శాఖలో పోస్ట్‌మన్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్నాడు. పదో తరగతి మార్కుల ఆధారంగానే ఈ ఉద్యోగం ఇస్తారు. దత్తురాం కంటే ఎక్కువ మార్కులున్న వారు కూడా దరఖాస్తు చేసుకున్నారు. దీంతో తనకు ఉద్యోగం రాదేమోనని బాధపడేవాడు. ఇంట్లో కూడా తనకు ఉద్యోగం వచ్చే అవకాశం లేదని నిరాశను వ్యక్తం చేశాడు. ఆగస్టు 1న తల్లిదండ్రులతో కలిసి పొలం పనులకు వెళ్లాడు. తల్లిదండ్రులు ఇంటికి వచ్చాక ఇంటి పక్కనే ఉన్న చేనులో పురుగుల మందు తాగి ఇంటికి వచ్చాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు నిర్మల్ ప్రభుత్వ దఖాఖానకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున దత్తురాం (23) మృతి చెందినట్టు తెలిపారు. తండ్రి జంగు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శంకర్ తెలిపారు.

గ్రానైట్ పరిశ్రమలపై సుమోటో పిల్

హైదరాబాద్, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ): కరీంనగర్ జిల్లా బావోపేట కొత్తపల్లి మండలం ఆసిఫ్‌నగర్‌లోని గ్రానైట్ పరిశ్రమల నుంచి కాలుష్యం వెలువడుతున్నట్టు అందిన లేఖను హైకోర్టు సుమోటో పిల్‌గా పరిగణించింది. గ్రానైట్ పాలిషింగ్, కటింగ్ యూనిట్ల నుంచి వెలువడుతున్న కాలుష్యం పలు గ్రామాలకు వ్యాపిస్తున్నదని, 10 గ్రామాల్లో 40 వేల మంది కాలుష్య కోరల్లో చిక్కుకున్నారని డాక్టర్ అరుణ్‌కుమార్ ఆ లేఖలో వివరించారు. దీంతో ఆ లేఖను పిల్‌గా స్వీకరించిన హైకోర్టు.. సీఎస్, పర్యావరణ, పరిశ్రమల శాఖల ముఖ్యకార్యదర్శులు, పీసీబీ, కరీంనగర్ కలెక్టర్, గనుల శాఖ సహాయ డైరెక్టర్, పర్యావరణ ఇంజినీరు, తహసీల్దార్లను ప్రతివాదులుగా చేర్చింది.

గుండెపోటుతో ఆటోడ్రైవర్ మృతి

- ఉపాధి లేక, ఫైనాన్షియర్ల వేధింపులు తట్టుకోలేక..
- వరంగల్ జిల్లా కాట్రపల్లిలో విషాదం

చింతిరెడ్డి రాంరెడ్డి (ఫైల్)

సంగెం, ఆగస్టు 3: ఓ వైపు ఉపాధి లేక పోవడం.. మరోవైపు ఆటో కిస్తీలు కట్టకపోవడంతో ఫైనాన్షియర్ల వేధింపులతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన ఓ ఆటో డ్రైవర్ శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ ఘటన వరంగల్ జిల్లా సంగెం మండలం కాట్రపల్లిలో జరిగింది. కుటుంబ సభ్యులు, గ్రామస్థుల కథనం ప్రకారం.. కాట్రపల్లికి చెందిన ఆటో డ్రైవర్ చింతిరెడ్డి రాంరెడ్డి(55) న్యూకాకతీయ ఆటో యూనియన్‌లో సభ్యుడు. కాంగ్రెస్ సర్కార్ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఆటోకు గిరాకీ లేక కొన్ని నెలలుగా ఇబ్బంది పడుతున్నాడు. ఈ క్రమంలో మూడు నెలలుగా డబ్బులు ఎల్లక ఆటో ఫైనాన్స్ కిస్తీలు కట్టలేదు. దీంతో ఫైనాన్షియర్లు ఇంటికి వచ్చి డబ్బులు కట్టకపోతే ఆటో గుంజుకుపోతామని హెచ్చరించారు. రోజూ ఫోన్లు చేస్తూ డబ్బులు చెల్లించాలని, లేకపోతే ఆటో ఎక్కడ కనిపిస్తే అక్కడ గుంజుకుంటామని బెదిరించారు. చేతిలో చిల్లి గవ్వ లేక, కుటుంబం గడవని పరిస్థితిలో కిస్తీలు ఎలా కట్టాలని తీవ్ర మానసిక ఒత్తిడికిలోనైన రాంరెడ్డి శనివారం ఉదయం గుండెపోటుతో మృతిచెందాడు. ఆయనకు తల్లి, భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆటో డ్రైవర్ రాంరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

కరెంట్ షాక్‌తో ఇద్దరు రైతులు మృతి

- భూపాలపల్లి జిల్లాలో ఘటనలు

రమేశ్, మోర్తల లక్ష్మారెడ్డి (ఫైల్)

రేగొండ/చిట్యాల, ఆగస్టు 3 : విద్యుదాఘాతంతో వేర్వేరు చోట్ల ఇద్దరు రైతులు మృతి చెందిన ఘటనలు శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చోటుచేసుకున్నాయి. రేగొండ మండలం రూపిరెడ్డిపల్లికి చెందిన రైతు పంచగిరి రమేశ్ (35) వరి నాటు వేసేందుకు ఇనుప గొర్రును భుజంపై వేసుకొని వెళ్తున్నాడు. సమ్మయ్యకుంట కట్టపై వేలాడుతున్న కరెంటు వైర్లకు ఇనుప గొర్రు తగిలి షార్ట్ సర్క్యూట్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాన్స్ కో అధికారుల నిర్లక్ష్యం వల్లే రమేశ్ మృతి చెందాడని కుటుంబ సభ్యులు పరకాల– భూపాలపల్లి జాతీయ రహదారిపై మృతదేహంతో ఆందోళనకు దిగారు. సీఐ మల్లేశ్‌యాదవ్, ఎస్సై రవికుమార్ న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కాగా చిట్యాల మండలం ముచిని పర్తి శివారులోని గుంటూరుపల్లికి చెందిన మోర్తల లక్ష్మారెడ్డి(35) తన పొలంలో వరి నారుకు నీరు పెట్టేందుకు మోటర్ ఆన్ చేస్తుండగా, ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు.

మరో రైతు ఆత్మహత్య

- వానలు రాక.. పెట్టుబడి లేక.. అప్పులు తీరక బలవన్మరణం
- సిద్దిపేట జిల్లాలో విషాదం

సత్తయ్య (ఫైల్)

చేర్యాల, ఆగస్టు 3: వానలు రాక.. పెట్టుబడి లేక.. ఉన్న అప్పులు తీరక మనస్తాపంతో మరో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేట జిల్లాలో శనివారం చోటు చేసుకున్నది. చేర్యాల మండలం చిట్యాలకు చెందిన రైతు మ్యాక సత్తయ్య(35) తన రెండున్నర ఎకరాల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, పెట్టుబడికి డబ్బులు అందక ఇబ్బందులు పడుతున్నాడు. అప్పటికే ఉన్న రూ.5 లక్షల అప్పు తీర్చే మార్గంలేక మనస్తాపానికి గురయ్యాడు. శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సత్తయ్యకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్షిత(ఫైల్)

డెంగ్యూతో నిండు గర్భిణి మృతి

ములుగురూరల్, ఆగస్టు 3: డెంగ్యూ జ్వరంతో నిండు గర్భిణి మృతి చెందింది. ఈ ఘటన ములుగు మండలం జాకారం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. జాకారం గ్రామానికి చెందిన మంచోజు రాజేంద్రప్రసాద్‌కు ఐదేండ్ల క్రితం వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన అక్షితతో వివాహం జరిగింది. వీరికి మొదటి కాన్పులో కూతురు జన్మించింది. ప్రస్తుతం రెండో కాన్పు కోసం ములుగు ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నది. 9 నెలలు నిండిన అక్షిత (28) డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ నాలుగు రోజులపాటు ములుగులోని ఓ ప్రైవేట్ దవాఖానలో వైద్యం పొందింది. అక్కడ తగ్గకపోవడంతో నర్సంపేటలోని మరో ప్రైవేట్ దవాఖానలో రెండు రోజులపాటు చికిత్స తీసుకున్నది. అయినా నయం కాకపోవడంతో వరంగల్‌లోని మరో ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు డెంగ్యూతోపాటు కామెర్లు వచ్చాయని, తల్లీబిడ్డకు ప్రమాదం ఉందని తెలిపారు. కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కిమ్స్ దవాఖానకు తరలించారు. వైద్యులు పరీక్షించి కడుపులో బిడ్డ చనిపోయిందని, శస్త్రచికిత్స చేసి మృత మగ శిశువును బయటికి తీశారు. అనంతరం చికిత్స పొందుతూ అక్షిత కూడా మృతి చెందింది.

బకెట్‌లోపడి చిన్నారి మృతి

పరిగి, ఆగస్టు 3 : బకెట్‌లో పడి 11 నెలల చిన్నారి మృతిచెందింది. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని టీచర్స్‌కాలనీలోనివాసం ఉంటున్న బీహార్‌కు చెందిన ధర్మేందర్ లక్ష్మీదేవి పల్లి సుగుణ స్టీల్ ఫ్యాక్టరీలో పనిచేస్తాడు. శనివారం ధర్మేందర్ డ్యూటీకి వెళ్లగా మధ్యాహ్న సమయంలో ఆయన భార్య శైలజ బట్టలు ఉతికి ఆరేసిన తర్వాత బాత్‌రూమ్‌లోకి వెళ్లింది. బాత్‌రూమ్ బయట ఆడుకుంటున్న 11 నెలల కూతురు బకెట్‌లో తల పెట్టగా ఊపిరి ఆడక చనిపోయింది. చిన్నారి మృతితో కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

తల్లి హత్య కేసులో కుమారునికి విముక్తి

- 11 ఏండ్ల తర్వాత తీర్పు

హైదరాబాద్, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ): తల్లిని హత్య చేశాడన్న కేసులో సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దగుండవల్లికి చెందిన పెద్ద గుండెల్లి అలియాస్ పెద్దగుండేల పోచయ్య నిర్దోషిగా బయటపడ్డాడు. ఈ కేసులో ఆయనకు కింది కోర్టు విధించిన యావజ్జీవ శిక్షను హైకోర్టు రద్దు చేసింది. పోచయ్య తల్లిది హత్యో, ఆత్మహత్యో వైద్యులు చెప్పలేదని తెలిపింది. ఈ కేసులో దర్యాప్తు అధికారులు సమర్పించిన సాక్ష్యాధారాల ఆధారంగా పోచయ్యకు యావజ్జీవశిక్ష విధించడం చెల్లదని, అందుకే కింది కోర్టు తీర్పును రద్దు చేస్తున్నామని హైకోర్టు ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది. దీంతో 2013 నుంచి జైలులో ఉన్న పోచయ్య ఎట్టకేలకు 11 ఏండ్ల తర్వాత నిర్దోషిగా బయపడ్డాడు.

ఇసుక అక్రమ మైనింగ్‌పై సుమోటో పిల్

హైదరాబాద్, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ): కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో ఇసుక అక్రమ మైనింగ్ జరుగుతున్నదంటూ ఆ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ప్రకాశ్ రాసిన లేఖను హైకోర్టు పిల్‌గా స్వీకరించింది. ప్రైవేటు వ్యక్తులతో పోలీస్, రెవెన్యూ, ఖనిజాభివృద్ధి కార్పొరేషన్, మైనింగ్ అధికారులు కుమ్మక్కై ఇసుక అక్రమ తవ్వకాలకు సహకరిస్తున్నారని, ప్రభుత్వానికి రోజువారీగా రూ.30 లక్షల నష్టం జరుగుతున్నదని ఆ లేఖలో వివరించారు. ఖుర్గం శెట్లూరు శివారులోని 6 క్వారీల్లో ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం ఇచ్చిన అనుమతుల గడువు ముగిసినప్పటికీ ఇంకా తవ్వకాలు కొనసాగుతున్నాయని పేర్కొంటూ.. భూగర్భ, గనులు, రెవెన్యూ, హోం, రవాణా శాఖల ముఖ్య కార్యదర్శులు, గనుల శాఖ ఎండీ, సహాయ డైరెక్టర్, కామారెడ్డి కలెక్టర్, ఎస్పీ, బిచ్కుంద తహసిల్దార్లను ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిల్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ జరుపనున్నది.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను

★రెడ్డి:28 Yrs, 6ft, MBBS, MD, Doctor, ప్రాపర్టీ 25Cr వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★రెడ్డి:30Yrs, 5'10", MS, Australia, SWE, 100K, ప్రాపర్టీ 20Cr వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★కాపు:28Yrs, 5'10", B.Tech., SWE, 18 Lakhs ప్రాపర్టీ 30Cr వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★మున్నూరుకాపు: 30 Yrs, 5'10", B.Tech, SWE, Hyd, 30 Lakhs వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★పద్మశాలి: 28 Yrs, 5'9", B.Tech, SWE, 11 Lakhs ప్రాపర్టీ 5Cr వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★గౌడ: 33 Yrs, 5'10", MBA, SWE, 13 Lakhs, వరుడికి తగిన వధువు కావలెను. 9010051444

★ముదిరాజ్: 30 Yrs, 5'11" B.Tech, SWE, 30 Lakhs ప్రాపర్టీ 20Cr వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★ లింగాయత్: 33Yrs, 5'8" B.Com, గవర్నమెంట్ జాబ్, 50,000/- PM వరుడికి తగిన వధువు కావలెను. 9010051444

★CASTE NO BAR: 29 Yrs, 5'4", B.Tech, SWE, 18 Laksh, వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★ 2వ పెళ్ళి–రెడ్డి: 44 Yrs 5'6", M.Tech, SWE, 30 Lakhs వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

వరుడు కావలెను

★రెడ్డి: 28 Yrs, 5'6", MBBS, MD, Doctor ప్రాపర్టీ 20Cr వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

★ రెడ్డి: 28 Yrs, 5'6", B.Tech, SWE, 16Lakhs ప్రాపర్టీ 10Cr వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★కాపు:29 Yrs, 5'8", MBA(11M) SWE, 45 Lakhs ప్రాపర్టీ 20Cr వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777

★మున్నూరు కాపు:29Yrs, 5'8", M.Tech(IIT),SWE, 20 Lakhs గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★పద్మశాలి:28 Yrs, 5'8", BE, SWE, Singapur, 95K, ప్రాపర్టీ 5Cr వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★గౌడ: 31 Yrs, 5ft, MBA, SWE, Hyd, 18Lakhs వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444

★ముదిరాజ్: 28 Yrs, 5'4", B.Tech, SWE, Bangalore, 20L P/A వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★ పెరిక : 24Yrs, 5'4", MS (Pursuing), USA, వధువుకి Any USA వరుడు కావలెను. 9010051444

★ CASTE NO BAR: 28 Yrs, 5'6", B.Tech, SWE,15Lakhs వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★2వ పెళ్ళి–CASTE NO BAR: 29Yrs, 5'7", B.Tech, SWE, 30,000/- PM వధువుకి Any వరుడు కావలెను. 7207930999

వధువు కావలెను

కోమట్ల అమ్మాయి కావలెను. 1వ కోమట్ల అబ్బాయి 36, M.Ed., పార్ట్‌టైమ్ లెక్చరర్, వ్యవసాయం, 11+10=21 వేలు, ఆస్తి 80 లక్షలు, నల్లగొండ. సెల్: 9121325068.

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857